విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 6 జులై 2025 పేజీలు : 6 వెల : 2.00


## తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త...



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ప్రారంభిస్తూ వస్తోంది.అయితే రాష్ట్రంలో అర్హులైన కవులు, కళాకారులకు రూ. 6వేలు పింఛన్ అందిస్తామని తెలంగాణ ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయంతెలిసిందే. అయితే తాజాగా ఈ విషయంపై రాష్ట్ర సర్కార్ దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.తెలంగాణ అంటేనే కవులు, కళాకారులకు పుట్టినిల్లు. ఉద్యమ సమయంలో ఎంతోమంది కవులు, కళాకారులు తెలంగాణ సంస్కృతిని తమ ఆట, పాటలతో ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ క్రమంలో అలాంటి కళాకారులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక విషయాలు వెల్లడించారు. తెలంగాణలోని కవులు, కళాకారులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.తెలంగాణ ఉద్యమంలో తమ ఆట, పాటలతో రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను భావి తరాలకు చాటి చెప్పిన కవులు, కళాకారులకు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వృద్ధ కళాకారులకు పెన్షన్ లు ఇచ్చి ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు.తమకు పింఛన్ తో పాటు ఆరోగ్య బీమా సదుపాయం, ప్రత్యేక హెల్త్ కార్డులు,గుర్తింపు కార్డులు జారీ చేయాలని కళాకారులు తాజాగా మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి విజ్ఞప్తి చేయడంతో ఆయన ఈ విషయంపై పాజిటివ్ గా స్పందించారు. ఇదే విషయంపై ముఖ్యమంత్రితో సమగ్రంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. కళా రంగానికి, కళాకారులకు తమ ప్రభుత్వం ఎప్పుడూ ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. అర్హులైన కళాకారులందరికీ రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇచ్చే అంశాన్ని సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఒక్కసారిగా బద్దలైన షిన్మోడేక్ అగ్ని పర్వతం
## అధికారుల హెచ్చరికలు




అగ్నిపర్వతం బద్దలైన ఘటన జపాన్ దేశంలోని ఇవాళ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మౌంట్ షిన్మోడేక్ అగ్ని పర్వతం ఒక్కసారిగా బ్లాస్ట్ అయింది.దీంతో దట్టమైన బూడిద, పొగ ఆకాశంలోకి ఎగసిపడుతోంది. ఈ నేపథ్యంలోనే స్థానికులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అగ్నిపర్వతం నుంచి వీలైనంత దూరం వెళ్లిపోవాలని ప్రకటించారు. అగ్నిపర్వతం బద్దలైన క్రమంలో జపాన్ వాతావరణ సంస్థ హెచ్చరిక స్థాయిని లెవల్ 3గా ప్రకటించింది. అగ్ని పర్వతం నుంచి రెండు మైళ్ల రేడియస్ వరకు భారీగా రాళ్లు పడే ప్రమాదం ఉందని పైరోక్లాస్టిక్ ప్రవాహాలను సంభవించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే, అగ్నిపర్వతం సమీపంలో దాదాపు 9 లక్షల మందికి పైగా నివాసితులు ఉన్నారని అధికారులు వెల్లడించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కాలేజీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం...



**-జూనియర్ కళాశాలల్లో నమోదు పెంచాలి...**
**-విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలి...**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చేలా ప్రోత్సహించాలని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అడ్మిషన్లు పెంచాలని అన్నారు. కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాల్లో జూనియర్ కాలేజీ విద్యార్థుల వసతి అంశాన్ని పరిశీలిస్తామని అన్నారు. ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారికి అవసరమైన మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం నుండి సమకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు తదుపరి ఉన్నత విద్యలో ఉచితంగా ప్రవేశాలు, అనేక అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి వెసులుబాట్లను తెలియజేసేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ కళాశాలలు ఉన్నచోట్ల ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ అంశాన్ని అధికారులతో చర్చిస్తామని తెలిపారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ దరఖాస్తు మార్గదర్శకాలకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి వి.గంగాధర్, ఓపెన్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

## బండి సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య
## ఆసక్తికర సంఘటన



బండి సంజయ్, పాడి కౌశిక్ రెడ్డి మధ్య ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. కరీంనగర్(%ణ%) హుజూరాబాద్ నియోజకవర్గం వీణవంక మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బండి సంజయ్, కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఇద్దరినీ శాలువాతో సత్కరించారు. బండి సంజయ్ కు కాస్త పింక్ కలర్, కౌశిక్ రెడ్డికి కాషాయ రంగు శాలువాతో స్థానిక నేతలు సన్మానించారు. 'ఆ శాలువా నాకు.. నా శాలువా అన్నకి కప్పితే బాగుండు' అంటూ కౌశిక్ రెడ్డి చమత్కరించారు.

## భక్తిశ్రద్ధలతో మొహర్రం పండుగ వేడుకలు



**-ఇల్లంతకుంట ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బొంగోని రాజు...**

**ఇల్లంతకుంట జూలై 05 ( మనవార్త ప్రతినిధి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామ ప్రజలు ఎంతో ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో పీర్ల పండుగ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొంగోని రాజు మాట్లాడుతూ తన చిన్నతనం నుండి పీర్ల పండుగ వచ్చిందంటే పది రోజుల పాటు ఎంతో ఉత్సాహంగా,సంబరంగా హిందూ,ముస్లిం అనే మత భావం లేకుండా అందరు కలిసి సంబరాలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.అయితే మండలంలో తీవ్ర కరువు పరిస్థితుల మూలంగా గ్రామాలలోని ప్రజలు వలసలు వెళ్లారు. కాగా మొహర్రం పండుగకు తమ మొక్కుబడులు తీర్చుకోవడానికి చాలా మంది వలసల నుండి తమ గ్రామాలకు తిరిగి రావడంతో ఈపీర్ల పండుగ వేడుకలు ఎంతో సంబరంగా జరుపుకోవడం జరుగుతుందని స్థానిక ప్రజలు అన్నారు. అదేవిధంగా మొహర్రం పండుగను తమ ప్రాంతంలోని ప్రజలు కులమతాలకు అతీతంగా కలిసి ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట ప్రాంత ప్రజలకు మొహర్రం పండుగ శుభాకాంక్షలు తెలిపారు.










## రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలి...



**-ఆరుతడి పంటలతో అధిక లాభాలు ఇన్చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ...**

**-రామాయంపేట...**

**జూలై 5 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

రామయంపేట మండల మరియు గ్రామంలో కంది పంట వేసే విధానాన్ని ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట తర్వాత మళ్లీ వరి పంట వేయడం ద్వారా కాండం తోలుచు పురుగు అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండు తెగులు మరియు ఉల్లికోడు వంటి తెగుళ్లు మరియు పురుగులు సోకి వరి పంట దిగుబడి పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది అదేవిధంగా వీటిని నివారించడానికి పురుగుమందుల్ని తెగులు మందుల్ని ఎక్కువసార్లు పిచికారి చేయడం వల్ల వాతావరణ కాలుష్యము అదేవిధంగా నీటి కాలుష్యము నేల కాలుష్యము తో పాటుగా పిచికారి చేసే రైతుల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని, వ్యవసాయ శాఖ ద్వారా వరికి ప్రత్యమ్నాయంగా ఆరుతడి పంటలు అయినటువంటి పప్పు జాతి పంటల సాగును ప్రోత్సహించడం జరుగుతుందనీ, ఇందులో భాగంగా జాతీయ ఆహార భద్రతా పథకం కింద కంది విత్తనాలను అందజేసి ఆ రైతుల క్షేత్రంలో వేసేటువంటి విధానాన్ని స్వయంగా పరిశీలించారు, అదేవిధంగా విత్తన దశ నుంచి పంటకోత వరకు వివిధ దశల్లో రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ కంది పంటలో సాగులో చీడపీడల నివారణ పద్ధతుల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు, ఆరుతడి పంటల సాగు వల్ల రైతులకు తక్కువ పంట కాలంలో మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందనీ మరియు పంట మార్పిడి వల్ల చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందనీ, పంట మార్పిడి వల్ల నేలలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవుల మరియు వానపాముల వృద్ధి చెంది పంటలు దిగుబడిలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటు రైతులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు



**-టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు...**

**-రామాయంపేట...**

**జులై 5 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

రామయంపేట నియోజకవర్గన్నీ తొలగించిన ఘనత మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి దక్కుతుందని, 12 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కాగితాలకే పరిమితమైనదని, దేవాలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు వచ్చాయని కాగితాలు మాత్రమే చూపించారని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు విమర్శించారు, రామాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ పై మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు, గత 12 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డిప్యూటీ స్పీకర్గా పాలించిన పద్మా దేవేందర్ రెడ్డి రామయంపేట నియోజకవర్గాన్ని ఎత్తేసిన ఘనత ఆమెకే దక్కుతుందని, రామాయంపేట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేరని వారు విమర్శించారు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్వగ్రామమైన కోనాపూర్ కు అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 40 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరచడం జరుగుతుందనీ, ఆయన అన్నారు, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కాగితాలతో ప్రజలను మభ్య పెట్టడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక కాగితాలు చూపించడమే కాకుండా పనులు చేస్తూ పెద్ద ఎత్తున అభివృద్ధి పరుస్తున్నామని వారు తెలిపారు, ఎన్నడూ లేని విధంగా మెదక్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయల నిధులు కేటాయించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రామాయంపేటలో నిర్మించుకోవడం జరుగుతుందని వారన్నారు, సర్పంచులకు బిల్లులు చెల్లించకపోవడంతో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రామాయంపేటలో అభివృద్ధి పేరిట సమాధి రాళ్లు వేశారని విమర్శించారు, కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను గతంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పోలీస్ స్టేషన్ తో పాటు ఇతర భవనాలు ప్రారంభించి నిధులు తామే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకున్నారని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తమ హయాంలోనే అభివృద్ధి టెండర్లు వేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు వారు తెలిపారు, కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే సహించేది లేదని తెలిపారు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ నాయకులపై ఎలాంటి విమర్శలు చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని వారన్నారు, సోషల్ మీడియాలో ఎలాంటి ప్రచారం చేసిన తప్పనిసరిగా కేసులు నమోదు చేయించి జైలుకు పంపిస్తామని వారు తెలిపారు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్వగ్రామానికి అభివృద్ధి కోసం నిధులు కేటాయించి అభివృద్ధి పరచడం జరిగిందని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు సుందర్ సింగ్, దేమే యాదగిరి, కాంగ్రెస్ నాయకులు అల్లాడి వెంకటేష్, పిట్ల ప్రకాష్ పోచమ్మల గణేష్, రెడ్డమైన నరేష్, డాకి స్వామి, చింతల స్వామి, బోట్ల వెంకటి, బైరం కుమార్, పోచమ్మల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## గోట్టంగొట్ట ను బౌద్ధ పర్యాటక క్షేత్రంగా ప్రకటించాలి



**-మాల మహానాడు...**

**జహీరాబాద్, జులై 5 (మన వార్త):**

బౌద్దులు పర్యటించిన గొట్టంగొట్ట చారిత్రక ప్రాంతాన్ని బౌద్ధ పర్యాటక క్షేత్రంగా ప్రకటించాలని మాల మహానాడు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దీపక్ ఆకాశ్, జహీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ధనరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం బీదర్ పార్లమెంటు సభ్యులు సాగర్ ఈశ్వర్ ఖండ్రే కు మాల మహానాడు ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండల కేంద్రం నుండి 5 కిలోమీటర్ల సమీపంలో ఉన్న కర్ణాటక సరిహద్దు గోట్టంగొట్ట ఒకనాటి బౌద్ధ సంఘానికి సంబంధించిన ప్రాంతగా వారు పేర్కొన్నారు. గతంలో పలు దఫాలు పురావస్తు పరిశోధనా విద్యార్థులు చేసిన పరిశోధనలో గొట్టంగొట్ట బుద్ధిస్టులు నడయాడిన ప్రాంతంగా గుర్తించారని ఎంపి కి ఇచ్చిన వినతిపత్రంలో వివరించారు. ఇదే విషయమై వార్తా ప్రచార మాధ్యమాల్లో వ్యాసాలు ప్రచురించబడ్డాయని సూచించారు. గొట్టంగొట్ట ను బౌద్ధ పర్యాటక క్షేత్రంగా ప్రకటించి అభివృద్ధి చెయ్యాలని, కర్ణాటక, తెలంగాణ ప్రజలకు గొప్ప చారిత్రక పర్యాటక కేంద్రంగా విరజిల్లే అవకాశం ఉందని ఎంపి కి తెలిపారు.

## టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ హఠాన్మరణం బాధాకరం, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ , జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టివి9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు.ప్రసాద్ మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని, చిన్న వయస్సులో మరణించడం బాధాకరమన్నారు.వారు మీడియా రంగంలో పనిచేస్తూ జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజా సమస్యలను మీడియాతో పరిష్కరిస్తూ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు,టీవీ 9 సిరిసిల్లా, వేములవాడ రిపోర్టర్ గర్ధాస్ ప్రసాద్ ఆకస్మిక మృతి చాల బాధాకరం



**-ప్రసాద్ మృతి మీడియా రంగానికి తీరని లోటు,వారి ఆత్మకు శాంతి చేకూరాలి...**

**-పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూలై 05 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

సిరిసిల్లా,వేములవాడ ప్రాంతాల్లో జర్నలిస్టుగా గర్ధాస్ ప్రసాద్ పని చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించారని,రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అధికారులతో,ప్రజలతో,వివిధ రాజకీయ పార్టీల నేతలతో,మీడియా మిత్రులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాడని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. దూరదృష్టవశాత్తు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధను కలిగించిందని,నాకు మంచి మిత్రుడని ,ప్రసాద్ ను కోల్పోవడం దూరదృష్టకరమని,ప్రజా సమస్యలను మీడియా ద్వార పరిష్కరిస్తూ,వివాదాలకు తావులేకుండా మెదలుకొనేవాడని,ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని నరేందర్ తెలిపారు.

## చిన్న శంకరంపేట నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మాలతి...




**-చిన్న శంకరంపేట...**

**జులై 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రజలు ఎవరైనా రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ఉంటే ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను చెప్పుకొని పరిష్కరించుకోవాలని చిన్న శంకరంపేట తహసీల్దార్ మాలతి అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్ గా మాలతి నేడు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా రెవెన్యూ కు సంబంధించిన భూ సమస్యలు కానీ ఇతరత్రా ఏవైనా సమస్యలు ఉంటే ఎలాంటి మధ్యవర్తిత్వానికి తావివ్వకుండా తమ సమస్యలను నేరుగా వచ్చి తెలుపాలని వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి కలవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎల్.జీ రాం హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ద్వార ఉచిత మెగా వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ



**జగిత్యాల ,జులై 5 ( మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్.రమణ సూచనల మెరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ద్వార తేదీ: 8.07.2025 రోజున 9 గంటల నుండి 1 గంట వరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక శుభమస్తు ఫంక్షన్ హాల్ ( టౌన్ హాల్ ) లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వారా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ( వైద్య శిబిరం ) ఏర్పాటు యొక్క పోస్టర్ హెల్త్ కేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి అయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రాయల్ ఎన్క్లేవ్ కాలనీవాసుల డిమాండ్లపై స్పందన మంచినీటి కాల్వలు సీసీ రోడ్డు కోసం ఆశ్వాసం ఇచ్చిన కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 5 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**

అల్వాల్ జిహెచ్ఎంసి మచ్చబొల్లారం డివిజన్ 133 పరిధిలోని రాయల్ ఎన్క్లేవ్ కాలనీ,రోడ్ నెంబర్7 ప్రాంతంలో సరిగ్గా డ్రైనేజ్ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాలనీవాసుల సంక్షేమ సంఘం సభ్యులు కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ ని కలిసి సమస్యలను వివరిస్తూ మెమోరాండం అందజేశారు. ఈ సమావేశంలో కాలనీవాసుల తరఫున అనిల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అబ్దుల్ సుకూర్, వి.వి. రెడ్డి, పాండే రంగాచారి, రాణి, శారద, కరిష్మా, రవలిక తదితరులు పాల్గొన్నారు. వారు గత కొంతకాలంగా వర్షాకాలంలో ఎటువంటి డ్రైనేజ్ వ్యవస్థ లేక మురుగు నీరు ఇళ్లలోకి వచ్చేస్తోందని, రహదారులు దెబ్బతినడం వల్ల వృద్ధులు,పిల్లలు సైతం రాకపోకలలో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కాలనీవాసుల విన్నపాన్ని గమనించిన కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ మాట్లాడుతూ. “నిజంగా ఇది అవసరమైన మౌలిక సదుపాయం. మచ్చబొల్లారం ప్రాంతంలో అభివృద్ధి కొనసాగుతోంది. రోడ్ నం. 7కి సత్వరంగా డ్రైనేజ్ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. కాలనీవాసుల సహకారం వల్ల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయి” అని తెలిపారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ....



**-చిన్న శంకరంపేట...**

**జూలై 5 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా చిన్న శంకరంపేట మండలంలోని చందంపేట సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ చైర్మన్ చింతల సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం సొసైటీ చైర్మన్ సత్యనారాయణ సీఈవో పాష, పాలకవర్గ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగిందని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సొసైటీల ద్వారానే మేలు జరుగుతుందన్నారు, రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతే రాజు కావాలని వారు కొనియాడారు సొసైటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చింతల సత్యనారాయణ తో పాటు మాజీ ఎంపీటీసీ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ, పాలకవర్గ సభ్యులు మల్లారెడ్డి, రామకృష్ణ, పోష గౌడ్, తాటికొండ స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ నాగభూషణం, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**-నిజాంపేట జులై 5...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యానికి పాల్పడ్డ సంఘటన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బుడిగె రామస్వామి,యొక్క తన 3.5 ఎకరాల వ్యవసాయ భూమిని అతని బంధువు గుర్తు తెలియకుండా అతనిపై నుంచి భూమిని మార్చుకోవడంతో రామస్వామి శనివారం మనస్థాపానికి చెంది పురుగుల మందు సేవించాడు. దీంతో స్థానికులు గమనించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భాజాపా పార్టీ తెలంగాణ రాష్ట నూతన అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి న్యాయవాది సీనియర్ నాయకులు మదన్మోహన్



**జగిత్యాల జులై 5( మన వార్త ప్రతినిధి సాకేత)**
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ . రామచంద్ర రావు ని బిజెపి జగిత్యాల జిల్లా నాయకులు మరియు సీనియర్ న్యాయవాది చిలుక మర్రి మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు అందజేశారు.

## ఆపద సమయంలో... అండగా నేనున్నానంటూ..



**మల్యాల, జులై 05(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రానికి చెందిన ఆగంతపు నవీన్ ఆపద సమయంలో ఉన్న ఓ మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నాడు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సదర్ మహిళకు రక్తం అవసరమనే సమాచారాన్ని అందుకున్న నవీన్ ఈ మేరకు తక్షణమే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తదానం చేశాడు. ఆపద సమయంలో వెంటనే స్పందించి మహిళకు అండగా నేనున్నానంటూ ఆదుకోవడంతో మల్యాల బ్లడ్ డోనర్స్ వారితో పాటు పలువురు స్థానికులు ఈ సందర్భంగా నవీన్ కు అభినందనలు తెలియజేశారు.

## ఎస్సై రమాకాంత్ కు ఆత్మీయ సత్కారం




**గంభీరావుపేట. జులై 5 మనవార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కూర సురేష్ ఆధ్వర్యంలో
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మున్నూరు కాపు మండల అధ్యక్షులు కూరసురేష్ ఆధ్వర్యంలో ఇటీవల గంభీరావుపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రమాకాంత్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మున్నూరు కాపు సంగం అధ్యక్షులు జిల్లల పరశురాములు, ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్, కోశాధికారి, వేషాల రాజు, ఉ పాధ్యక్షుడు, చెల్లాపురం దేవయ్య,, సంయుక్త కార్యదర్శులు, ఆకుల ప్రశాంత్, నరానీ రాజు, సలహాదారులు, సిరిపురం శంకర్, వేషాల రమేష్, జిల్లాల రాజయ్య, దేశెట్టి శంకర్, పంతుల వారి రాజు తోపాటు సభ్యులు పాల్గొన్నారు

## డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం సాధన కమిటీకి ఘన సన్మానం



**-డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన వ్యాప్తి కోసం మరో పోరాటం...**
**-డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ సాధన కమిటికి సంఘీంభావం తెలిపిన ప్రతి ఒక్కరికి జై భీమ్,ధన్యవాదములు.....**
**-దళిత, బహుజనుల సంఘాల జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ : మోదుగు జోగారావు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 5( మన వార్త ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం:పోస్టాఫీస్ సెంటర్, జులై(05): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, డా.బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కోసం మూల స్తంబాలుగా నిలువబడి నిరహార దీక్ష చేసిన అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీకి ఘనంగా సన్మానించిన దళిత, బహుజన సంఘాల జే.ఏ.సి.నాయకులు.మొదటిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందరివాడు,నిరహార దీక్షకు పూర్తిగా సహకరించిన లగడపాటి. రమేష్ చేతుల మీదుగా పూల దండ వేసి, ఘనమైన నివాళ్లు అర్పించిన,అనంతరం విగ్రహ సాధన కమిటీకి వేల్పుల. నరసింహరావు,సిద్దెల.రవి, సిద్దెల.తిరుమలరావు, కశిమెల్ల.రమేష్,దేపంగి. వెంకటరమణ లను పూల మాల,శాలువతో ఘనంగా సన్మానించి జై భీమ్ లు తెలిపినారు. మోదుగు జోగారావు మాట్లాడుతూ విగ్రహ సాధన కమిటీకి నిరాహదీక్ష చేస్తున్న సమయంలో సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాల నాయకులకు, రాజకీయపార్టీ నాయకులకు, కులసంఘాల నాయకులకు, అన్ని విద్యార్థి సంఘాల నాయకులకు, మహిళా సంఘాల నాయకులకు, మున్సిపాలిటీ నుంచి సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ లకు అన్ని వర్గాల వారికి పేరు, పేరున జై భీమ్, ఉద్యమ నమస్కారాలు తెలిపినారు.త్వరలో వీరందరతో కలిపి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో గడ్డం. రాజశేఖర్,రాజేంద్ర, ఇస్రం.పుల్లయ్య, ఏడుకొండలు, సంజీవ్, కుమార్ తదితరులు పాలుగోన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మల్యాల, జులై 05(మన వార్త ప్రతినిధి)**
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మల్యాల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 35 మంది లబ్ధిదారులకు 7 లక్షల 18 వేల రూపాయల విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి , వెల్మ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మల్లయ్య, ఎండి ఇమామ్, బుచ్చిరెడ్డి, గుర్రం వెంకన్న, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, నక్కా అనిల్ , బివి రమణ, బండి రవి , కర్ణాకర్, శంకర్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మగూడలో నూతనంగా నిర్మిత టి.జి లక్ష్మీ వెంకటేష్ వనిత హాస్టల్‌కి ఘన ప్రారంభం..



**మేడ్చల్ జిల్లా జూన్ 5 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**మైసమ్మగూడలో నూతనంగా నిర్మించిన టి.జి లక్ష్మీ వెంకటేష్ వనిత హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై హాస్టల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి టి.జి వెంకటేష్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొని హాస్టల్ నిర్మాణానికి సహకరించినవారికి అభినందనలు తెలిపారు.హాజరైన ప్రముఖులు మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి రూరల్ జిల్లానాయకులు మల్లికార్జున్ అసెంబ్లీ కో-కన్వీనర్ పి. శివాజీ రాజు జిల్లా ఓబీసీ అధ్యక్షులు బూరుగుపల్లి అశోక్ కొంపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి మధుకోశాధికారి మహేందర్ సాగర్ తదితర నేతలు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వనిత హాస్టల్ విద్యార్థినులకు, ఉద్యోగాన్వేషిణులకు సురక్షితమైన వసతి కేంద్రంగా మారుతుందని, మహిళా విద్యాభివృద్ధికి ఇది ఓ మైలురాయిగా నిలవనుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

## ప్రధానమంత్రి జీవన యోజన పథకం కింద 2 లక్షలచెక్కు అందజేత..



**-నిజాంపేట జులై 5...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సౌడ బాల్ రాజ్,గత నాలుగు నెలల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుడు స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాయోజన పథకానికి అర్హుడు కావడంతో బ్యాంక్ సిబ్బంది శనివారం మృతిని భార్య మాదవి,కి ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియం చేసుకోవాలి.ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఇట్టి పథకాలు భరోసా కల్పిస్తాయన్నారు. అనంతరం చెక్కు మంజూరుకు కృషి చేసిన తాజా మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ కు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్ ఏ రవి మనోహర్,అకౌంటెంట్ స్వాతి, ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి గద్దర్ అభిమానుల సంఘం డిమాండ్..

**మల్కాజ్గిరి జిల్లా జూన్ 5 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అర్హత కలిగిన జర్నలిస్టులకు వెంటనే ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షులు సి.యల్. యాదగిరి డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షల నేపథ్యంలో ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, తమ సంఘం జర్నలిస్టుల పక్షాన నిలుస్తుందని ప్రకటించారు. ప్రజా సంక్షేమ పథకాల ప్రచారంలో, నిజమైన సమాచారాన్ని సమాజానికి అందించడంలో పాత్రికేయులు ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు.హెల్త్ కార్డులుపెన్షన్ సౌకర్యంబస్సు రైల్వే పాసులు ఇందిరమ్మ ఇండ్లు పిల్లల కోసం స్కూల్ ఫీజు రాయితీలు.ఈ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, జజ్జనక కళా మండలి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం ఫ్రంట్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ %-% న్యూఢిల్లీ, మరియు గద్దర్ అభిమానుల సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే శాంతియుతంగా జరుగుతున్న పోరాటానికి మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తాం.పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం.జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించి,వారు చేపట్టిన దీక్షలను విరమించేటట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.సి.యల్. యాదగిరి అధ్యక్షులు గద్దర్ అభిమానుల సంఘం.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన పిఎసిఎస్ చైర్మన్ లు...



**-నిజాంపేట జులై 5...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**
అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శనివారం నిజాంపేట, కల్వకుంట,గ్రామాలలోని సొసైటీల వద్ద సొసైటీ చైర్మన్లు అందే కొండల్ రెడ్డి, బాపురెడ్డి,ల ఆధ్వర్యంలోజెండాలను ఆవిష్కరించి చెట్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సొసైటీల ద్వారానే మేలు జరుగుతుందన్నారు. బ్యాంకులలో లోన్ కావాలని తిరిగితే బ్యాంకు అధికారుల సహకారం అంతంత మాత్రాన్నే ఉందని సొసైటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతే రాజులని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కల్వకుంట నిజాంపేట సొసైటీ డైరెక్టర్లు అబ్దుల్ అజీజ్, కాస రాజేశం, రేణుక, మైపాల్, బజార్ శ్రీనివాస్ గౌడ్,దుర్గయ్య, సుధాకర్ రెడ్డి,నారా గౌడ్, సీఈఓ లు గోపాల్ రెడ్డి శోభారాణి, కంప్యూటర్ ఆపరేటర్లు, రమేష్, మైపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవో సి పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వినతి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 5 మన వార్త జిల్లా ప్రతిని అంతోని :** బొల్లారంలోని తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా హెడ్‌క్వార్టర్‌కి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా వెళ్లి ఉన్నతాధికారులను కలిసి కీలక అభివృద్ధి విషయాలను చర్చించారు.ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు ప్రెసిడెంట్ రాజీవ్, కర్నల్ క్యూ. వినయ్ కుమార్, కమాండింగ్ జి.ఎస్. సురేష్ లతో సమావేశమైన ఎమ్మెల్యే మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఏఓసి పరిధిలో అదనపు రహదారుల నిర్మాణం, రైల్వే బ్రిడ్జిల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు.ప్రజల రాకపోకల కోసం మౌలిక సదుపాయాలు బలపర్చాల్సిన అవసరాన్ని వెల్లడించిన ఎమ్మెల్యే అభ్యర్థనకు ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించారు.త్వరలోనే దీనిపై ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జగదీష్ బాబు, మితానియల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అరుణ్ రావు పాల్గొన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎప్పుడూ కట్టుబడి ఉన్నానని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# సారపాకలో సిఐటియు బైక్ ర్యాలీ



**బూర్గంపాడు/ మనవార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక చౌరస్తాలో జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగినది. సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోల్డ్ గా తెచ్చి కార్మికులపై ఉక్కుపాదం మోపుతోందని జీఎస్టీ పేరుతో పేద ప్రజానీకానికి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం చేస్తూ పేద ప్రజానీకం దగ్గర వసూలు చేసిన జిఎస్టి సొమ్మును బడా భూస్వాములకు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు పన్నుల రూపంలో రాయితీలు ఇచ్చి వారికి పేదల సొమ్మును దోచిపెడుతూ మన హక్కులను చట్టాలను కాపాడుకొనుటకు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు అన్ని రంగాల కార్మిక వర్గాలు మరియు వ్యవసాయ కార్మికులు ప్రజలు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణరంగా గౌరవ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరావు నూనె వెంకన్న, శ్రీనివాసరావు ప్రేమ్ చంద్,విద్యాసాయి,రమణ, పండు. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్నిసద్వినియోగం చేసుకోవాలి





**-ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ...**

**-పోస్టర్ ను ఆవిష్కరించిన పార్టీ నాయకులు...**

**జగిత్యాల జిల్లా: జులై 5 మన వార్తా ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఎల్.రమణ సూచన మేరకు ఎల్.జీ రాం హెల్త్ కేర్, వెల్ఫేర్ సొసైటీ ద్వార మంగళవారం 9 గంటల నుండి 1 గంట వరకు శుభమస్తు ఫంక్షన్ హాల్ " టౌన్ హాల్" లో అపోలో రిచ్ హాస్పిటల్ వారిచే నిపుణులైన వైద్యుల ద్వార ఉచిత మెగా వైద్య శిబిరం ను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం నాయకులు హెల్త్ కేర్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న పోస్టర్ ను ప్రధాన కార్యదర్శి ఆయిల్నేని సాగర్ రావు, వైస్ ప్రెసిడెంట్ గట్టు సతీష్ ఆవిష్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

# పేరు గల్లంతు పై విచారణ


మండల ప్రజా పరిషత్ కార్యాలయము, బుగ్గారం

-:నోటీస్:-

తేది:03.07.2025

మండల పరిషత్ అభివృద్ధి అధికారి
M.P.P BUGGARAM

**-నోటీసులు జారీ చేసిన ఎంపివో అఫ్జల్ మియా....**

**జగిత్యాల జిల్లా: జూలై 5 మన వార్తా ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

బుగ్గారం గ్రామ పంచాయతీ ఆన్ లైన్ రికార్డుల్లో ఇంటి యజమాని పేరు గల్లంతు విషయంపై ఈ నెల 8న (మంగళ వారం) మధ్యాహ్నం 2:00 గంటలకు స్థానిక ఎంపీవో కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి అఫ్జల్ మియా విచారణ చేపట్ట నున్నారు. ఈ మేరకు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసి పెగడపల్లి మండలం రాజారాంపల్లి కి బదిలీ పై వెళ్ళిన పంచాయతీ కార్యదర్శి నరేందర్ కు నోటీసులు జారీ చేశారు. ఇంటి యజమాని పేరు గల్లంతు తో పాటు మరో రెండు ఇండ్ల ఆన్ లైన్ అసెస్మెంట్ తేదీలలో కూడా తేడా రావడం పై విచారణ జరుపనున్నారు. సంబంధిత అసెస్మెంట్, మ్యుటేషన్, పర్మిషన్ పత్రాల ప్రతులతో సహా విచారణకు హాజరు కావాలని నరేందర్ ను ఆదేశించారు. పిర్యాదుధారుడు చుక్క గంగారెడ్డి తో పాటు ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి అక్బర్ ను కూడా ఇట్టి విచారణలో పాల్గొనాలని సూచిస్తూ... నోటీస్ ప్రతులను అందజేశారు.

# సి ఐ టి యు జిల్లా 4వ మహాసభలు జయప్రదం చేయండి




**-సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు...**

**పెబ్బేరు జులై 05(మన వార్త ప్రతినిధి**

వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో ఈరోజు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలోని షావ్ టు షావ్ విరాళాలు సేకరణ చేయడం జరిగింది. ఈ నెల 14 15న పెబ్బేర్ పట్టణంలో జరిగే సిఐటియు 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పెబ్బేరు పట్టణ ప్రజలకు, కార్మిక లోకానికి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14న పెబ్బేరు పట్టణంలో అంబేద్కర్ చౌక్ నుండి సహారా ఫంక్షనల్ వరకు భారీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి సిఐటియు జాతీయ కోశాధికారి సాయిబాబా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జయలక్ష్మి పాల్గొంటారని, 15న ప్రతినిధుల సభ ఉంటుందని, వనపర్తి జిల్లా కార్మిక లోకం 4 వెయల మంది కార్మికులతో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం బహిరంగ సభ ఉంటుందని వనపర్తి జిల్లా కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి పెబ్బేరు పట్టణంలో జయప్రదం కోసం విరాళాలు ఇచ్చినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలియజేస్తా ఉన్నాము. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్,పెద్ద ఖాజా,సూర్యవంశం రాము, బాల గౌడ్, రంగస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు హనీఫ్.లక్ష్మన్న,నారాయణ, రాముడు.ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు ఉషన్న, మన్యం, నారాయణ.తదితరులు పాల్గొన్నారు

# బాసర యూనివర్సిటీ కి మదూర్ జడ్పిహెచ్ఎస్ విద్యార్థినిల ఎంపిక



**-చిన్న శంకరంపేట జూలై 5...**
**(మన వార్త ప్రతినిధి నరేందర్)**

శుక్రవారం ప్రకటించిన యూనివర్సిటీ బాసరలో ప్రవేశాల కోసం ప్రకటించిన మొదటి విడత ప్రవేశ ఫలితాలలో చిన్న శంకరంపేట మండలం మదూర్ జడ్పీహెచ్ఎస్ కు చెందిన రాజేశ్వరి, దుర్గ భవాని అనే విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం రవీందర్ రెడ్డి తెలిపారు. మదూర్ కు చెందిన జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ట్రిపుల్ ఐటీ బాసరకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు విద్యార్థినిలను, వారి ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మదూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాబోధనను చేస్తు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. మండల కేంద్రంలోని విద్యార్థులు కావేరి, వైష్ణవి, బాసరకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వాన్ని తెలిపారు.

# అల్వాల్ ఎస్హెచ్ఓగా ఏ. ప్రశాంత్ బాధ్యతలు స్వీకరణ




**మల్కాజిగిరి జిల్లా జూలై 5 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో ఏ. ప్రశాంత్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ హెచ్ ఓ) గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ అధికారులతో పాటు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు అతన్ని అభినందించారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, చట్టాన్ని అమలు చేయడంలో నూతన ఎస్హెచ్ఓ ఏ. ప్రశాంత్ సేవలు ప్రజలకు ఉపకరించేలా ఉండాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# నాంపల్లి బీజేపీ కార్యాలయంలో నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావుకి అభినందనలు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 5 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : నాంపల్లిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్. రామ్‌చందర్ రావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు చింతల మాణిక్య రెడ్డి, బోదే శ్రీనివాస్, గిరివర్ధన్ రెడ్డి, వేణు తదితరులు పాల్గొని రామ్‌చందర్ రావుకి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దే నాయకుడిగా ఆయన నాయకత్వంపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. రామ్‌చందర్ రావు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నేత. ఆయన నాయకత్వంలో బీజేపీ తెలంగాణలో మరింత ప్రబలంగా ఎదుగుతుంది అని పేర్కొన్నారు.

# వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయి జాగ్రత్తగా ఉండాలి



**నార్సింగి జూలై 5(మన వార్త ప్రతినిధి నరేందర్ )**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈ సిహెచ్ స్వామి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుందిని గాలి, వానలకు చెట్లు విరిగిపోవడం,విద్యుత్తు లైన్లు తెగిపోవడం లాంటి సంఘటనలు జరుగుతుంటాయిని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా విద్యుదాఘాతం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు ఇప్పటికే జోరుగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారునిన్నారు. వ్యవసాయ బావుల మోటార్లు,స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తడిసిన కరెంట్ స్తంభాలను,విద్యుత్తులైన్లకు తగిలే చెట్లను ముట్టుకోకూడదు ఒకవేళ కరెంట్ లైన్లపై చెట్ల కొమ్మలు పడి ఉంటే స్థానిక విద్యుత్తు అధికారికి సమాచారం అందించాలి. గాలి దుమారం,వర్షం వచ్చినప్పుడు తెగిపోయిన విద్యుత్తు తీగలను తాకరాదు. వీలైతే స్థానిక విద్యుత్తు అధికారికి సమాచారం అందించాలి. ఉరుములు, మెరుపులతోవర్షం పడేటప్పుడు టీవీ,వాటర్ మోటర్స్,రిఫ్రిజిరేటర్, కంప్యూటర్ల స్విచ్లను ఆఫ్ చేయాలి. లేకపోతే షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. కరెంట్ లైను కింద మొబైల్ ఫోన్లులో మాట్లాడరాదుఇంటికి ఉన్న విద్యుత్తు సర్వీస్ వైరు ఒకవేళ పాడైపోతే,వెంటనే సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్లి మార్పించుకోవాలి ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఉండాలిని అన్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపారు.


# కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్



**-శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు సిబ్బంది..**

**హనుమకొండ జులై 05(మనవార్త ప్రతినిధి)**:కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కుడా అధికారులు సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ ఘాతానికి గుర్రై పాడి గేదె మృతి



**భీమారం జులై 05(మనవార్త ప్రతినిధి)**:విద్యుత్ ఘాతానికి గుర్రై పాడి గేదె మృతి చెందిన సంఘటన గ్రేటర్ పరిధిలో ని 55వ డివిజన్ భీమారం శ్యామల చెరువు కట్ట శివారులో చోటుచేసుకుంది. బాధితుడు కొండం అశోక్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం మేతకు వెళ్ళిన సూడి గేదె విద్యుత్ స్తంభానికి ఉన్న ఎర్తింగ్ తీగకు తగిలి మృత్యువాత పడిందని తెలిపారు. మృతి చెందిన పాడి గేదె విలువ సుమారు లక్ష యాభై వేల రూపాయలు ఉంటుందని అన్నారు.

# ఆయిల్ ఫామ్ మొక్కలు అవగాహన సదస్సు..




**గంభీరావుపేట. జులై 4 మన వార్త ప్రతినిధి**

నాటుతున్న రైతులకు అవగాహన కల్పించిన ఉద్యానవన మరియు వ్యవసాయ అధికారులు శనివారం గంభీరావుపేటఆ మండలం లింగన్నపేట విలేజ్ లో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించి ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు జిల్లా ఉద్యానవని అధికారి లత మాట్లాడుతూ జిల్లాలో 2102 ఎకరాలలో పైగా ఆయిల్ ఫామ్స్ సాగు అవుతుంది మరియు గంభీరావుపేట మండలంలో ఇప్పటివరకు 128 ఎకరాల్లో సాగు అవుతుంది ఈ సంవత్సరం 2000 ఎకరాలతో లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాము పంటకు మద్దతుగా ప్రభుత్వం సహాయం నర్సరీలో ఒక్కో ఆయిల్ మొక్క ధర 193 రూపాయలు ఉండగా కేవలం 20 రూపాయలకు మాత్రమే ప్రభుత్వం అందిస్తుంది. పంట నిర్వాహణ ఖర్చులకోసం ఎకరాకు 4200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందించబడుతుంది. నమ్మకమైన మార్కెట్ హామీ ప్రభుత్వం బైబ్యాక్ అగ్రిమెంట్ ద్వారా రైతుల ఉత్పత్తిని నేరుగా కొనుగోలు చేస్తుంది. ప్రతినెల పారదర్శకంగా ధరను ప్రభుత్వమే నిర్ణయిస్తుందనీ ఉద్యాన అధికారి లత పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ అధికారి లోకేష్, వ్యవసాయ అధికారులు సాయి తేజ, ప్రవీణ్, ప్రీ యూనిక్ మేనేజర్ ప్రేమ్ సాయి రెడ్డి, ఆఫీసర్ హరీష్, రైతులు కమలాకర్ రెడ్డి, రంగారావు తదితర రైతులు పాల్గొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటాలనుకున్న రైతులు ఉద్యానవన శాఖ అధికారులను గాని వ్యవసాయ శాఖ అధికారులు.

# మెరుగైన వైద్య సేవలను అందించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ జిల్లా జులై 05(మనవార్త ప్రతినిధి):** పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్స్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల లోని సామాజిక ఆరోగ్య కేంద్రం సి. హెచ్.సి ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి కేసుల గుర్తింపు,ఓపీ సేవలు, చికిత్సకు అందుబాటులో ఉన్న మందులు,ఎక్స్ రే పనితీరును గురించి సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్,వైద్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓపి వివరాలు నమోదు చేసిన రికార్డుతో పాటు ఫార్మసీ ని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఇతర విభాగాలను పరిశీలించారు ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల గురించి వైద్యులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సమాధానమిచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ ఎలా చేస్తున్నారని పరిశీలించినట్లు తెలిపారు. ఓపి పేషంట్ల నమోదు ఆరోగ్య కేంద్రం నిర్వహణ మందులకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు చెప్పారు. ఆరోగ్య కేంద్రంలో చిన్నచిన్న లోపాలను సవరించుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. వారం రోజుల్లో మరోసారి ఆరోగ్య కేంద్రం సందర్శనకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పరకాలలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హిమబిందు,ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అహ్మద్, ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ,డిఈ రాజశేఖర్,ఏఈ నాగరాజు, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాల సాంప్రదాయాలకు సంస్కృతులకు నిలువుటద్దం సీత్లా పండుగ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5(మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం పరిసర ప్రాంతాల్లో బంజారా (లంబాడి) తెగలకు చెందిన జాతులు వారు ముందుగా ఏర్పాట్లను ఘనంగా చేసుకుంటున్నారు సీట్ల పండుగ లేదా సీత్లా భవాని పండుగ బంజారా (లంబాడీ) తెగలకు చెందిన ఒక ముఖ్యమైన పండుగ ఇలాంటి ప్రకృతిని ఆరాధించే పండుగ అలాగే పంటలు బాగా పండాలని పశుసంపద వృద్ధి చెందాలని కోరుతూ జరుపుకుంటారు. సీట్ల పండుగ సీత్లా విశేషాలు ఈ పండుగ సమయం ఆషాఢ మాసంలో తొలకరి వర్షాలు కురుస్తుండటంతో విత్తనాలు వేసిన తర్వాత ఈ పండుగ జరుపుకుంటారు ఘనంగా జరుపుకుంటారు వారి వారి సాంప్రదాయ పద్ధతుల్లో సాంప్రదాయ దుస్తులతో చక్కగా చూడముచ్చటగా సాంప్రదాయ సిద్ధంగా పండుగ వాతావరణాన్ని జరుపుకుంటారు చిన్నపిల్లలు పెద్దలు ముసలివారు యువకులు మహిళలు అందరూ పండుగ వాతావరణం లో దేవత సీత్లా భవాని లేదా సీతాల మాతను పూజిస్తారు వారి ఆచారాలు ప్రకారం అమ్మవారికి గుగ్గిళ్లు (ఘుగ్రీ) పాయసం (లాప్సీ) నైవేద్యంగా సమర్పిస్తారు కోళ్లు మేకలను సమర్పిస్తారు వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. మొక్కులు మొక్కుకుంటూ పంటలు బాగా పండాలని పశుసంపద వృద్ధి చెందాలని అటవీ సంపద తరగకూడదని మొక్కులు చెల్లించుకుంటారు. ప్రాముఖ్యతజి బంజారా తెగ వారి సంస్కృతి సంప్రదాయాలకు సీట్ల పండుగ సీత్లా పండుగ ప్రతీక అని చెప్పవచ్చు

# ప్రభుత్వ ఉద్యోగం రాలేదని యువతి ఆత్మహత్య



**హనుమకొండ జిల్లా జులై 05(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన రావుల రమేష్ సునీత దంపతులు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బీటెక్ పూర్తి చేసి రెండేళ్లుగా ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలు రాస్తున్న తమ చిన్న కూతురు రావుల ప్రత్యూష వయస్సు 24. అతి తక్కువ మార్కుల తేడాతో పలు ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోవడంతో తాను తీవ్ర మనస్తాపానికి గురై,ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ప్రత్యూష.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా డా. పాలడుగుల సురేందర్



**వరంగల్ జులై 05(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా మూడవ మహాసభలు వరంగల్ లోని పోచం మైదాన్ లోని కెమిస్ట్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు ఈ సందర్భంగా మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జక్కుల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బొట్ల స్వామిదాస్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా డాక్టర్ పాలడుగుల సురేందర్ అక్షిత బ్యూరో చీఫ్ వరంగల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి




**జమ్మికుంట, జులై 05( మన వార్త ప్రతినిధి):**

స్కాలర్షిప్, ఫీ రిఎంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలోహాహామండల తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సిద్ధిక్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. రియంబర్స్మెంట్ బకాయిలు రాకపోవడం వల్ల కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు రావలసిన సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కావున ఎలాంటి ఆంక్షలు లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ ,సందీప్, రక్షక్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డ్రైవర్స్ కు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీచేసినఅధికారులు,ఏఐటీయూసీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 (మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్లకు శనివారం నాడు కొత్తగూడెం ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో ట్రాన్స్పోర్ట్ జిఎం శ్రీ ఎం రామనాథం గారు మరియు ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబల్యు కిష్టాపర్ ల చేతుల మీదగా మొట్టమొదటిగా సీఎంపిఎఫ్ పాస్బుక్కులను పంపిణీ చేశారు. ముందుగా ఇటీవలనే నూతనంగా ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎం రామనాథం గారికి కన్వేయన్స్ డ్రైవర్స్ ఫ్లవర్ బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం అధికారులు,యూనియన్ నాయకులు కలసి కార్పొరేటు ప్రైవేట్ కన్వేయన్స్ డ్రైవర్లకు సీఎంపిఎఫ్ పాస్బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో 2022 నుండి సీఎంపిఎఫ్ ప్రైవేటు డ్రైవర్లకు ప్రారంభమైనదని దానికి సంబంధించిన 2022 - 23 మార్చి వరకు కటింగ్ అయిన పిఎఫ్ నగదు వివరాలను నమోదు చేశారని,అతి కొద్ది రోజులలో 2023- 24 సంవత్సరం కి సంబందించినవి తెలియజేస్తారని,2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు సీఎంపిఎఫ్ ఆన్లైన్లో అప్డేట్స్ చూసుకోవాలని సూచించారు. ప్రతి డ్రైవర్ సీఎంపిఎఫ్ నగదును తమ భవిష్యత్తు అవసరాల కోసం ఉపయోగించుకొని, సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. సీఎంపిఎఫ్ పాస్ బుక్కులు ఇప్పించడానికి కృషిచేసిన ఏఐటీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామసేసయ్య క్లర్కు నాగరాజు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె మధుకుమార్,నాగిరెడ్డి నరసింహారావు,రవి,పవన్, లోకేష్,ముత్తర్ రామస్వామి,రామానుజం. నరేష్,లక్ష్మీనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**మల్యాల, జులై 05(మన వార్త ప్రతినిధి )** బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో సీట్ సాధించిన మల్యాల కు చెందిన శివప్రియను స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ ఆధ్వర్యంలోని కులస్తులు నేడు సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ ఏడాది వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో 579 మార్కులు సాధించి మండలంలోనే టాపర్ గా నిలిచింది. ఈ కార్యక్రమంలో బోడ గోవర్ధన్, తటిపాముల రాజేందర్, బందారి అశోక్, కొక్కుల సుధాకర్,తాటిపాముల శ్రీహరి, వేముల సంతోష్, కుసుమ రాజు, అడువాలా కృష్ణ, కటకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ల ప్రయోజనాల కోసం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 మన (వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం జూలై 9న దేశ రక్షణ కోసం జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలనిప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర బాధ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు, శనివారం నాడు మంచికంటి భవన్ లో సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎజె రమేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా సదస్సు జరిగింది,ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్పోరేట్లకు దేశ సంపదను కట్టబెట్టేందుకు బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని విమర్శించారు, దేశ వ్యాప్తంగా 44 కోట్లమంది కార్మికులు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మె చేస్తున్నారని తెలిపారు, అదేవిధంగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని,అదిక ధరలు తగ్గించాలని, ఉపాధి హామీ చట్టం రక్షణకు,మహిళలపై జరుగుతున్న దాడులు ఆపాలని డిమాండ్ చేస్తూ సమ్మెలో భాగస్వామ్యం కావాలని అన్నారు,ఎన్నికల సందర్భంగా బీజేపీ అధికారంలోకి రాగానే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని,స్విస్ బ్యాంకుల్లో నల్లధనం తెచ్చి ప్రజలను లక్షాదికారులను చేస్తానని మాయ మాటలు చెప్పిన మోడీ నేడు అంబానీ,అదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కట్టబెడుతూ దేశ సంపదను లూటీ చేస్తుంటే ప్రజా తిరుగుబాటు తప్పదన్నారు,భారత రాజ్యాంగం పై దాడి, రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరిస్తూ ప్రతిపక్షాలపై, రచయితలు,జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని ఆయన కోరారు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లింగయ్య, సమ్మయ్య, నాయకులు ఈర్ల రమేష్, ముదిగొండ రాంబాబు, గడ్డం స్వామి, నిమ్మల వెంకన్న,బి. చిరంజీవి,కె. వెంకటేశ్వర్లు, గద్దల శ్రీనివాస్, పిట్టల అర్జున్,సత్రపల్లి సాంబశివరావు,యాసా నరేష్,మోరంపూడి శ్రీనివాసరావు, మర్మం చంద్రయ్య, సున్నం గంగ,బండారు శరత్ బాబు, బత్తుల వెంకటేశ్వర్లు, కొమరం కాంతారావు, తులసి రాం, ఈసం నరసింహారావు,ఆలేటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు వస్తే కేసులు పెట్టండి



**-ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్..**

**హనుమకొండ, జులై0(మనవార్త ప్రతినిధి):** ప్రభుత్వ హాస్టల్స్ లలో విద్యార్థి సంఘాల పేరుతో చందాలకు గాని వసూళ్లకు గాని పాల్పడితే కేసులు నమోదు చేయండి అని అధికారులను సూచించారు. సంఘాల వారికి మామూలు ఇవ్వడం వల్ల హాస్టల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం కరువైందని ఘాటుగా విమర్శించారు. హాస్టల్లో హెడ్మాస్టరు,వార్డెన్లు తప్పు చేయొద్దని,మధ్య దళారులకు భయపడి వారికి మామూలు ఇవ్వకూడదని సూచించారు. శనివారము హనుమకొండ నగరంలోని జులైవాడలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జులైవాడ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని 400 మంది ఇప్పటికి పైగా ఉండే విద్యార్థుల కొరకు కనిస సౌకర్యాలు కరువయ్యాయని వాపోయారు. పాఠశాల అంటే మంచి విద్యాబోధన,ప్రభుత్వ మెను ప్రకారము ఆహారం అందేలా చూడాలని, విద్యార్థి సంఘాల పేరుతో వసూళ్లకు పాల్పడే వారిని గుర్తించి వారిపై ఫిర్యాదులు చేయాలని అధికారులను సూచించారు. విద్యార్థులకు కేటాయించే నిధులలో విద్యార్థి సంఘాలు వసూళ్లకు పాల్పడే బ్యాచులు ఉన్నన్ని రోజులు విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఉండదని పేర్కొన్నారు. అలాగని వార్డెన్ హెడ్మాస్టర్లు ప్రిన్సిపాల్ లు తప్పు చేస్తే విడిచి పెట్టే ప్రసక్తే లేదని అధికారులను హెచ్చరించారు. ప్రతి ఆదివారం నాడు పండగ వాతావరణం ను తలపించలా కల్చరల్ ప్రోగ్రామ్లు ఏర్పాటు తో హాస్టల్ వాతావరణ ఉండాలని, ప్రతిరోజు గుడ్డుతోపాటు,చికెన్, మటన్ పండ్లు అందించాలని, విద్యార్థినులకు హాస్టల్కు వచ్చిన తర్వాత ఇల్లు గుర్తు రాకుండా ఉపాధ్యాయులు,వార్డెన్లు తల్లిదండ్రుల మాదిరిగా వారిని చూసుకోవాలని వారి సొమ్మును దోచుకోవాలని చూస్తే ఎస్టీ కమిషన్ ఊరుకోదని హెచ్చరించారు. జులైవాడ హాస్టల్ ఎన్నో సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులకు బోధన అందించారని కానీ వారిని ఉన్నత స్థానంలో నిలపడంలో ఉపాధ్యాయుల బృందం విఫలమైందని అన్నారు. త్వరలోనే హాస్టల్ కు కావలసినటువంటి మౌలిక సదుపాయాలు ఏమైతే ఉన్నాయో తనకు పంపించాలని అన్ని విధాలుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే దిశలో.ఎస్టి కమిషన్ చొరవ తీసుకుంటుందన్నారు. హాస్టల్లో మినరల్ వాటర్ ప్లాంట్,ప్రొజెక్టర్లు, రెండు నెలల లోపు ఏర్పాటు చేస్తామన్నారు. జులై వడ ఆశ్రమ పాఠశాల నుండి క్రీడలలో తక్కువ శాతం విద్యార్థులు ఉంటున్నారని,కబడ్డీ , ఖో ఖో,ఆర్చరీ,విద్యలలో ప్రావీణ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటరెడ్డి,ఆర్డీవో రమేష్ రాథోడ్, ఐటిడిఏ ఏపీఓ వసంత్ జాదవ్, హనుమకొండ డిటిడిఓ ప్రేమ కళ, వరంగల్ డిటిడిఓ సౌజన్య, హెడ్మాస్టర్ రమాదేవి,గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్ నాయక్,బిఆర్ ఎస్ నాయకులు మునావత్ నరసింహ నాయక్,స్టేషన్ఘన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్,మాజీ ఎంపిటిసి సోము,కేయూ విద్యార్థి సంఘం నాయకులు గుగులోతు రాజు నాయక్,విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు అజ్మీరా వెంకట్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు తేజావత్ ఫణి కుమార్,జి బి ఎస్ ఎస్ ఎస్ కోశాధికారి,కార్యదర్శిగుగులోత్ తిరుపతి, గుగులోతు వినేష్ విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినికి సన్మానం



**మల్యాల, జులై 05(మన వార్త ప్రతినిధి )**
మల్యాల కేంద్రానికి చెందిన భువనకృతి ఈ సంవత్సరం వెలువడిన నీట్ ఫలితాల్లో 508 మార్కులతో ఎంబీబీఎస్ సీట్ సాధించినందున స్థానిక పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్ ఆధ్వర్యంలోని కులస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థునికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోడ గోవర్ధన్, తటిపాముల రాజేందర్, బండారి అశోక్, కొక్కుల సుధాకర్, కటకం శ్రీనివాస్, తాటిపాముల శ్రీహరి, వేముల సంతోష్, కుసుమ రాజు, అడువాలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రా మామ తిందాం హోటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన:ఏనుగు సుదర్శన్ రెడ్డి




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 5, మనవార్త.**
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల్ కొండమడుగు గ్రామంలో హోటల్ శ్రీను వారి కుమారుడు సాయితేజ నూతనంగా ఏర్పాటు చేసిన రా మామ తిందాం హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఘట్కేసర్ మండల్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సదానంద్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో మాజీ సర్పంచ్ ఇస్తారి, మాజీ వార్డు సభ్యులు శ్రీకాంత్ గౌడ్, నాయకులు జీవన్ రెడ్డి, జంగయ్య యాదగిరి, పాండురంగం, నాగరాజ్, శ్రీనివాస్, శ్రీకాంత్ చారి, నరేష్, మహేష్, ప్రేమ్చంద్ గౌడ్, భానుచందర్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**వేములవాడ జూలై 05 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ లోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు తెలంగాణ సాంప్రదాయ దుస్తులలో వచ్చి బోనాలని ఎత్తుకొని అమ్మవారికి బోనాలుసమర్పించడం జరిగింది టీచర్స్ బోనాల పండుగ యొక్క విశిష్టతను పండగ గొప్పతనాన్ని విద్యార్థులకు అర్థం చేయించారు తెలంగాణలో బోనాల పండుగ అతి విశిష్టత పొందిందని ప్రతి ఒక్కరూ బోనాల పండుగను హిందూ సాంప్రదాయ పద్ధతుల్ని పాటించాలని కరస్పాండెంట్ నరాల దేవేందర్ తెలియజేశారు ప్రతి పండుగను మా స్కూల్లో విద్యార్థులతో నిర్వహిస్తామని పండుగల గురించి విద్యార్థులకు తెలియజేస్తామని ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియ తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీచర్స్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థుల ప్రగతి వేగవంతం




**– ేఎ ెంంట్్స ఓరియంటేషన్ డే...**
**జమ్మికుంట, జులై 05( మన వార్త ప్రతినిధి):**
న్యావింల్లీనియంం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో పేరెంట్స్ ఓరియంటేషన్ డేను శ్ని ఎా ం్ం విజయంవంతంగా నిర్వహించాం. ఈ కార్య్రక్వానికి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై, పాఠశాల విద్యా విధానం, పిల్లల అభివృద్ధి మార్గదర్శకాలు తదితర విషయాలపై అవగాహన పొందారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం పాఠశాల అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం వల్లే విద్యార్థుల ప్రగతి వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వారు పెద్దఎత్తున హాజరైనందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నామని చెప్పారు. అనంతరంప్రిన్సిపల్ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నడవాలని,ఇది మంచి మౌలిక స్థంభం అని తెలిపారు. చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఓరియంటేషన్ కార్యక్రమాల ద్వారా తల్లిదండ్రులకు స్పష్టత పెరుగుతుందని,ఇది పిల్లలపై వారి దృష్టిని మరింత మెరుగుపరుస్తుందన్నారు. తల్లిదండ్రులు కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ప్రమాణాలు, పాఠశాల నిబద్ధతపై విశ్వాసం కలిగి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వామ్యం అయిన టీచర్లు, సిబ్బంది మరియు తల్లిదండ్రులకు న్యూమిల్లీనియం సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించిన సహాయ మంత్రి,ఎమ్మెల్యే



**జమ్మికుంట, జులై 05( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. అదే విధంగా వినవంక లో అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభించారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో వినవంక లో 78 లక్షలతో 18 అంతర్గత సీసీ రోడ్లకు,జమ్మికుంట గంగ్రపల్లి ఇతర గ్రామాలలో 78 లక్షల వ్యయం తో 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమములో బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,ఉపాధ్యక్షుడు సంపత్ రావు,మండల అధ్యక్షుడు సంపత్ రావు,సొసైటీ చైర్మన్ సంపత్, బీ ఆర్ ఎస్ పార్టి మండల అధ్యక్షుడు రమేష్,బిజెపి, బీ ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సీత్ల పండుగను అందరూ ఒకే రోజు జరుపుకోవాలి భారతీయ గోర్ బంజారా పోరాట

## సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 (మనవార్త ప్రతినిధి )**
సీత్ల పండుగను బంజారాలు అందరూ ఒకే రోజు జరుపుకోవాలిబంజారాలు అతి పవిత్రంగా జరుపుకొనే సీత్లాభవాని పండుగను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారాలూ వేరుగా కాకుండా ఒకేరోజు ఈ నెల జులై 8న జరుపుకోవాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లంబాడి సోదరులంతా తమ ఊరిలో ఉన్న పాడిపంటలు, పశువులు బాగుండాలని గ్రామంలో ఆనంద ఉత్సవాలతో మన తర తరాలు జరుపుకునే సీత్లా భవాని పండుగ అన్నారు. జాతి ఐక్యతను చాటుకోవాలంటే వేరుగా కాకుండా మన మందరం ఒకే రోజు జరుపుకుంటే బంధాలు, ఆత్మీయతులు, జాతి ఐక్యత పెరుగుతుందన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలు ఎండమావేనా..



**–రాచమల్ల రాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ సంక్షేమ సంఘం...**
**కరీంనగర్, జులై 05( మన వార్త ప్రతినిధి):**
రాష్ట్రం లోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం అమలు చేయడం ఎండమావిగా మారిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు అన్నారు. శనివారం రోజు కరీంనగర్ లోని బీసీ కార్యాలయంలో యువజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ అధ్యక్షతన బీసి యువజన సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాచమల్ల రాజు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యా హక్కు చట్టం అమలు చేయమని చెప్పిన అధికారులు కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్ ఇవ్వాలని చట్టంలో ఉంటే ప్రైవేట్ పాఠశాలలు మాత్రం విద్యార్థుల నుండి అడ్మిషన్ ఫీజ్ వసూల్ చేస్తున్నారని అన్నారు. ఈ ఫీజ్ కొన్ని పాఠశాలల్లో ఐదు వేల నుండి పది వేల వరకు ఉంటే కార్పొరేట్ పాఠశాలల్లో ఇరువై ఐదు వేయిల వరకు వసూల్ చేస్తున్నారని తెలిపారు. ఇంత దోపిడి జరుగుతున్న కూడా విద్యాశాఖ అధికారులు మాత్రం ఏమి తేలియనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలల్లో ఇరువై ఐదు శాతం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య అందించాలి కానీ ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనను పాటించిన దాఖలాలు లేవని అన్నారు. చట్టం అమలులో ఇంత నిర్లక్ష్యం జరుగుతున్న విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇచ్చే మామూళ్లు తీసుకొని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. జి.ఓ 1 ప్రకారం ప్రైవేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం వారి ఆదాయ వ్యయాల ఆడిట్ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించాలని నిబంధన ఉన్నా ఎవరు కూడా ఈ నిబంధన పాటించడం లేదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను దోపిడి చేస్తూ యాజమాన్యాలు కోట్లకు ఎదిగారని అన్నారు. ఒక వేళ విద్య వ్యాపారం కాకపోతే యాజమాన్యాలు ఖరీదైన కార్లలో తిరుగుతూ విలాసవంతంగా ఎలా ఉంటున్నారని అడిగారు. ప్రభుత్వం నిర్లక్ష్యం మరియు అధికారుల అలసత్వం తో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఆడింది ఆట పాడింది పాటగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబం వారి ఆదాయంలో యాభై శాతం వారి పిల్లల చదువుకు ఖర్చు చేసి ఆర్థికంగా కృంగిపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారులను మేల్కొల్పి ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలని కోరారు. అలాగే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ శాఖ కూడా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ఆర్థిక లావాదేవీల పై నిగపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీనివాస్, వాయిల రాజ్ కుమార్, చింటూ, కుసుంబ ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న స్నేహితులు



**మల్యాల, జులై 05(మాన వార్త ప్రతినిధి )**
మల్యాల కేంద్రానికి చెందిన రుద్రవేణి రాకేష్ గత నెల 13న అనారోగ్యం తో మృతి చెందాడ. అతనికి భార్య ఒక కూతురు ఉన్నారు. వారు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మిత్రులు యంగ్ రైసర్స్ యూత్ (పెద్దమ్మవాడ) సభ్యుల సహకారంతో సమకూర్చిన 17 వేల రూపాయలు, అలాగే మన నేస్తం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ మల్యాల మండలం వారు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను వారి భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసర గణేష్(ఆర్మీ), సంకర జయసూర్య, ఐతరవేణి మహేష్, అరెల్ల రంజిత్, గడుగు రఘు, అనురూథ్, రాగొల కుమార్ , మ్యదారి లవన్, కొక్కుల వేణు, అరే సతీష్, గుర్రం బన్నీ, కాలికంటి వెంకటేష్,, పొన్నం శివ, ముస్కెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన కార్పొరేటర్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 5, మనవార్త.**
ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా వీధులు శుభ్రం చేసే పారిశుద్ధ కార్మికులు తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాలు దేవేందర్ రెడ్డి సూచించారు. శనివారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఆరోగ్య సంరక్షణ కోసం జిహెచ్ఎంసి అందజేసిన రక్షణ కిట్లను కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పారిశుద్ధ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పారిశుద్ధ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎల్ లు, మల్లాపూర్ డివిజన్ పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార జెండా ఆవిష్కరణ



**చేగుంట, జులై 5 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలోని పిఎస్ఎస్ కార్యాలయం వద్ద అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సొసైటీ చైర్మన్ బాగులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ గనక నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బాగులు మాట్లాడుతూ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం జరుపుకుంటారని అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 అనేది సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధిలో సహకార సంస్థల పాత్రను ప్రోత్సహించే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి చేపట్టిన కార్యక్రమం. ఈ చొరవలో భాగంగా, మొక్కల పెంపకం, అవగాహన ప్రచారాలతో సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్య కార్యకలాపాలు నిర్వహించబడుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాములు, సీఈఓ సందీప్, సొసైటీ డైరెక్టర్లు రఘురాములు, సిద్ధిరాములు, సత్యనారాయణ, రమేష్, మోహన్ సిబ్బంది లక్ష్మణ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి



**హసన్ పర్తి భీమారం జులై 05(మనవార్త ప్రతినిధి):** చింతగట్టు క్యాంప్ కెనాల్ రోడ్ శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో తులసి బార్ దగ్గర మహమ్మద్ యాకుబ్ అనే వ్యక్తి రోడ్డు దాటుతుండగా సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ వైపు నుండి వేములవాడ వెళ్తుండగా బస్సు డ్రైవర్ బస్సును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ రోడ్డు దాటుతున్న యాకుబ్ ని ఢీకొట్టేసరికి,అతడికి తలకి మరియు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.